# షోడశోపచార పూజ - అవగాహన

మాస్టర్ కె. పార్వతీకుమార్

ధనిష్ఠ

ఈ ప్రచురణ యొక్క కంటెంట్ సద్భావన చర్యగా మరియు వ్యక్తిగత ఉపయోగం కోసం మాత్రమే ఉచితంగా ఇవ్వబడుతుంది. దానిని అలానే ఉంచడం మన బాధ్యత.
విధంగానైనా లేదా ఏ ప్లాట్‌ఫారమ్‌లోనైనా వాణిజ్యీకరణ నిషేధించబడింది, అలాగే ప్రచురణకర్త యొక్క వ్రాతపూర్వక అనుమతి లేకుండా పంపిణీ, లేదా పూర్తిగా, లేదా కొంత భాగాన్ని ప్రచురించడం నిషేధించబడింది. అన్ని హక్కులూ గ్రంధకర్తవి, ప్రచురణకర్తవి.

ప్రథమ ముద్రణ : 2005 ప్రతులు : 1,000
ద్వితీయ ముద్రణ : 2011 ప్రతులు : 1,000

అన్ని హక్కులు గ్రంథకర్తవి.

వెల : రూ॥ **10-00**

ప్రాప్తిస్థానము :
జగద్గురు మందిరము
(ది వరల్డ్ టీచర్ టెంపుల్)
'రాధామాధవమ్', 14-38-2, ముప్పిడి కోలనీ,
విశాఖపట్నం - 530 002.
ఫోన్ : 0891-2701531
e-mail : dhanishta@rediffmail.com

ముద్రణ :
ఎక్సేలియన్ ప్రింటింగ్ స్కూల్
విశాఖపట్నం - 530 016.
☏ 2747320, 9848075132.

# ధనిష్ఠ

"ధనిష్ఠ" అనగా ధనపూరిత దివ్యవాయువు. ధనమనగ దివ్యసంపద. అది కేవలము డబ్బుకాదు. డబ్బుతో సంపదను కొలువలేము, కొనలేము. సంపద జీవన వైభవమునకు సంబంధించినది. మన శ్రుతులలో అగ్ని, వాయువు, ఇంద్రుడు, బృహస్పతి యిత్యాది దివ్య ప్రజ్ఞలను ధనమనిరి. ఆర్షవిజ్ఞానమే నిజమైన ధనము. అట్టి ధనమును కూర్పుచేసి వ్యాప్తి చేయుటకు 'ధనిష్ఠ' 1992లో జనించినది.

"ధనిష్ఠ" డా॥ కంభంపాటి పార్వతీకుమార్ గారి వాక్కును సి.డి., ఆడియో, వీడియో క్యాసెట్ల రూపములోను, పుస్తకముల రూపములోను భద్రపరచి సత్సాధకుల కందించునట్టి యజ్ఞార్థ కర్మను చేపట్టినది.

"ధనిష్ఠ" ఒక చక్కని గ్రంథాలయమును, ధ్యానమందిరమును, సద్గోష్ఠికై వలసిన ప్రశాంత వాతావరణమును - "జగద్గురు మందిరము" గ ఏర్పరచి, ఆసక్తి కలవారికి ధ్యానము, స్వాధ్యాయము నేర్పుచున్నది.

## సంకలనకర్త : డాక్టర్ కంభంపాటి పార్వతీకుమార్

**మా**తృదేశము మొదలుగా ఉత్తర అమెరికా, లాటిన్ అమెరికా మరియు ఐరోపా ఖండములలోగల ఆధ్యాత్మిక జిజ్ఞాసువులకు ప్రచోదనము కలిగించుచూ, భక్తి, జ్ఞానము, వైరాగ్యము, యోగాభ్యాసము యిత్యాది విషయములలో బోధనలు గావించుచూ, పరమగురువుల మార్గానుయాయులకు వెలుగు దారి చూపించుచున్న సత్సాధనా సంపత్తిగల నవయుగ యోగ మార్గదర్శి డాక్టర్ కె. పార్వతీకుమార్‌గారు. వారి బోధనలు లెక్కకు మించి యున్ననూ, పలురకములైన విషయ, విజ్ఞానబోధనలుగా తెలియవచ్చును. అవి బోధనలుగానే కాకుండా నిత్యజీవితమున అనుసరణీయమై, ఆచరణ యోగ్యమై, ఆచరించువారికి సత్యదర్శనమున సత్వర ఫలితముల నందించుచున్నవని తెలుపుట అతిశయోక్తి కానేరదు.

సాంఘిక, ఆర్థిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, కళా రంగములలో వారి నిరంతర సేవలను గుర్తించి, గౌరవించి,

ఆంధ్ర విశ్వకళాపరిషత్ "డాక్టర్ ఆఫ్ లెటర్స్" పట్టా నందించి, ఆదర్శవంతమైన వారి సేవలను కొనియాడినది.

ఆర్థిక, సాంఘిక, సేవారంగములలో - మానవాళి మనుగడలో సుఖము, శాంతి పరిమళింపజేయు సూత్రముగా ఆధ్యాత్మికత అలరారినప్పుడే, దానికి సాఫల్యత, సార్థకత ఉండునని, "మానవ సేవయే మాధవసేవ" అను మాటకు సరియైన అర్థము యిదేనని శ్రీ కుమార్‌గారు తమ ప్రవర్తన ద్వారా తెలియపరచుచున్నారు.

శ్రీ పార్వతీకుమార్ బాధ్యతగల గృహస్థు, పేరున్న ఆర్థిక సలహాదారు, విజ్ఞానమును వికసింపజేయు గురువు, శారీరక-మానసిక రుగ్మతలను తొలగింపజేయు వైద్యులు, అనేక గ్రంథముల సంకలనకర్త, నిగర్వి, నిర్మల హృదయులు.

జ్ఞానము ఏ ఒక్కరికి చెందినది కాదనియు, జ్ఞానులు సైతము అందరునూ జ్ఞానమునకే చెందిన వార నియూ, జ్ఞానమే సరియగు వాహికల నెన్నుకొని తనను తాను

ప్రకటించుకొను చుండుననియూ, అందుచే నిజముగా ఎవ్వరూ గ్రంథకర్తలు కాజాలరనియూ, సంకలన కర్తలే ననియు శ్రీ కుమార్‌గారి దృఢవిశ్వాసము. విశేష పరిజ్ఞానము గల ప్రతిభావంతులైనప్పటికి సౌశీల్యముతో సామాన్యుల మిత్రత్వము నభిలషించు సమవర్తి.

శ్రీ పార్వతీకుమార్‌గారి ఆధ్వర్యమున ఎన్నియో ధార్మిక సంస్థలు దేశవిదేశములలో పరహితసేవ గావించు చున్నవి. "పరహితము పరమధర్మ" మను ఆర్యోక్తి వారి జీవితమును నడిపించు చున్నది. భగవద్ధ్యానము, స్వాధ్యాయము, పరహితములకు త్రిధాబద్ధులుగా ఎందరో ఆస్తికులకు వారు ప్రపంచమున ప్రచోదనము గావించు చున్నారు. పరమగురు పరంపర వారి కాదర్శము.

**- ధనిష్ఠ**

# ప్రస్తావన

**భా**రతదేశమున భగవంతుని ఆరాధన చేయుటకు నిర్దిష్టమైన ఒక విధానము కలదు. మానవునిలోని సంస్కారములు పెంపొందించుకొనుటకు ఈ విధానము ఆవశ్యకము. అదియే నిత్యషోడశోపచార పూజా విధానము. ఈ కార్యక్రమము అర్థవంతముగ నిర్వహించు కొనుటకును, ప్రాశస్త్యము తెలుసుకొనుటకును, 16 ఉపచారములతో భగవంతుని ఆరాధించు విధము, మనలోనికి ఆవాహనము చేసుకొను విధానము అతి విశిష్టమైన

వివరణముతో, ఈ విషయమును తెలుసుకొనుటకు, ఆ విధానమును అనునిత్యము ఆచరించుచున్న మాస్టర్ పార్వతీకుమార్‌గారి ద్వారా జిజ్ఞాస పేరిట ఒక ప్రవచన కార్యక్రమము అవగాహన కొరకు నిర్వహించబడుచున్నది. స్ఫూర్తి చెందిన సోదరుల అభ్యర్థన మేరకు పుస్తక రూపమున ధనిష్ఠ అందించుచున్నది.

- ధనిష్ఠ.

# షోడశోపచార పూజ - అవగాహన

**జి**జ్ఞాసువు లందరికి హృదయపూర్వక నమస్కారములు. షోడశోపచార పూజ, దాని విధానము, ప్రాముఖ్యం తెలుసుకొని అర్థవంతంగా చేసుకుంటే, ధ్యానం వలన ఏ విధమైన అనుభూతి కలిగి దేహంనుంచి విడుదల అంటే విముక్తి కలుగుతుందో, అదే విధంగా షోడశోపచారపూజ ద్వారా ఆ విధమైన అనుభూతి పొంది దేహం నుండి విముక్తి కలుగుతుంది. అందువలన చాలా ముఖ్యమైన నిత్యపూజగా దీనిని మన పెద్దలు మనకి అందించారు. కలియుగంలో జీవులెక్కు వగా బాహ్య ప్రపంచంలోనే తిరుగాడే మనస్సు కలిగి ఉండి, అంతర్ ప్రపంచంలోకి ప్రవేశించ

లేరు. అంతర్లోకముల, దివ్యలోకముల స్పర్శలేదు కాబట్టి ధ్యానం నిలవదు. కలియుగాంతంలో ఉద్ధవుడు ధ్యానం గురించి శ్రీకృష్ణుడిని అడిగితే కలియుగంలో ధ్యానం కన్నా నిత్యషోడశోపచార పూజ చేసుకుంటే, తద్వారా దివ్యానుభూతి కలిగి దైవదర్శనానికి మార్గం ఏర్పడి ఆ విధంగా యోగంలో ప్రవేశించవచ్చు అని స్వామి తెలియ పరిచాడు. కలియుగంలో మానవులకి ఇంద్రియ ములయొక్క ఆకర్షణ ఎక్కువ. షోడశోపచార పూజలో ఇంద్రియములన్నింటికీ పని ఉంటుంది. ధ్యానంలో ఇంద్రియములకి పని ఉండదు. అందు చేత అవి వాటి ఇష్టమొచ్చిన పని చేస్తాయి. ఇలా బయట ప్రపంచంలో ఆకర్షితులైన జీవులకు ధ్యానం

కుదరదు. మనస్సెప్పుడూ ఇంద్రియముల వెంట పడి వంద రకాలుగా పోతూ ఉంటుంది. మనస్సుకి పుట్టుకస్థానం హృదయం. మనం కన్నులు మూసు కుని ధ్యానం చేస్తున్నా బయట విషయాలే గుర్తు వస్తూ ఉంటాయి. కలియుగంలో మానవులకి ఇంద్రియ ప్రధానమైన జీవనమే ఉంది. అవి ఎలా నడిపిస్తే అలానడుస్తూ ఉంటారు. ఇంద్రియములకి ఎటువంటి ఆకర్షణ వుంటే, అవి అటువంటి ఇంద్రియార్థములవైపు నడిచి వెళుతూ ఉంటాయి. ఆకర్షణ మనస్సు యొక్క లక్షణం. వీటి వెంట మనస్సు పరిగెడుతూ ఉంటుంది. ధ్యానానికి మనస్సు నిగ్రహం కలిగి, చాలా నియమ నిష్ఠలతో కూడిన జీవితం ఉండి, ఉత్తమమైన ఆత్మనియతి

ఉండాలి. ఇవి లేనివారు ధ్యానం అని వ్యామోహ పడటం కన్నా, షోడశోపచారపూజ చేసుకుంటే బాగుంటుంది.

అందుకని మన మాస్టర్ ఇ.కె.గారు జగద్గురు పీఠం సోదరబృందానికి నిత్య షోడశోపచార పూజా విధానం ఒకటి ఏర్పాటు చేసి తాను నిర్వ ర్తించుకొని దానిని మనకందరికీ అందించారు. అది సర్వశుభప్రదము. ప్రత్యేకించి కలియుగంలో రకరకాల బాధలు ఉండి, ధర్మం అంతంత మాత్రంగా ఉండటంవలన, జీవులెక్కువగా ఇబ్బంది పడుతూ ఉంటారు. అందువల్ల ఈ పూజ జరగవలె నని మాస్టరుగారి ఆకాంక్ష. దీనిని మగవారైనా, ఆడవారైనా నిర్వర్తించుకోవచ్చు. ఏ ఇంట్లో నిత్యము

షోడశోపచార పూజతో ఒక దేవతకు పూజ జరుగుతూ ఉంటుందో ఆ ఇంట్లో శుభము, మంగళము అయిన కార్యాలు జరుగుతాయి. భక్తి మార్గంలో ఈ పూజా విధానం చాలా సులభమైన మార్గము. ఈ పూజ చేసేటప్పుడు సద్గురువుల యొక్క స్మరణచేసి పూజ చేసుకుంటే, వారి సహాయం కూడా ఉంటుంది. అందుకనే ప్రతి పూజకి గురు ప్రార్థన ఉంటుంది. దీని తర్వాత దైవప్రార్థన చేసుకుంటే మనకి చక్కని అనుభూతి వస్తుంది. ప్రపంచం అంతా నిద్ర లేచేముందు పూజ చేసు కుంటే ప్రశాంతత ఉంటుంది. ఇలా మొత్తమంతా ప్రశాంతంగా ఉండే ఏర్పాటు చేసుకోవలసిన బాధ్యత మనదే. హడావిడిగా ఉన్నప్పుడు దైవ

ఆరాధనలు, ధ్యానాలు కుదరవు. అందుకనే 5, 10 నిముషాలు ముందుగా అన్నీ అమరిక చేసుకుని, మనస్సు, శరీరం విశ్రాంతి తీసుకున్నాక, ప్రశాంతమైన, నిర్మలమైన మనస్సుతో అక్కడ కూర్చోవాలి. మనం ఉన్న గృహంలో ముఖ్యమైన స్థానంలో దైవాన్ని ప్రతిపాదించుకోవడం అనేది మనకి దైవమునందు ఎంత ప్రాముఖ్యత, భక్తి, శ్రద్ధ ఉన్నాయో అనేది తెలుస్తుంది. దైవానికి గాని, సద్గురుమూర్తికి గానీ, మనం ఏర్పాటుచేసే వేదిక మన హృదయమంత విశాలంగా ఉండాలి. మన హృదయం ఎంత విశాలంగా ఉందో ఈ వేదికని బట్టి తెలుస్తుంది. మన ఇంట్లో ముఖ్యమైన స్థానం దైవానికి ఉందా లేదా చూసుకుని దానిని ఏర్పాటు

చేసుకోవాలి. ఇది చాల ముఖ్యమైన విషయం. మనింట్లో అందరికన్నా పెద్దవాళ్ళు, దైవం ఆ వేదిక దగ్గర ఉన్నాడని గుర్తుపెట్టుకోవాలి. అందుచేత పూర్వం ఇంట్లోకి బంగారం గాని, ఆభరణాలు గాని, వస్త్రాలుగాని, కొత్తగా ధాన్యంగానీ, ఏది తెచ్చుకున్నా అది దైవం దగ్గర ఒక రాత్రి ఉంచి మర్నాడు దాన్ని తీసుకునే సంప్రదాయం మన జీవితాల్లో ఉండేది. ఇలా చేయడం మన హృదయంలో వేదికని ఏర్పాటు చేసుకోవడం కోసమే. మన దేవుడి గూడు మన ఇంట్లో ఒక దేవాలయంలాగ ఉండాలి. మనకి హృదయం కేంద్ర స్థానం. మన హృదయం లేకపోతే మనము ఎలా లేమో, అలాగే మనపూజా వేదికకి కూడా

అంత ప్రాముఖ్యత చూపించాలి. పగలు అక్కడికి గాలి, వెలుతురు రావాలి. ఇది శ్రద్ధకి సంబంధించిన విషయం. శ్రద్ధలేనివారికి ఈ ప్రపంచంలో ఏదీరాదు, జరగదు. ఇహంలోను, పరంలోను శ్రద్ధ చాలా ముఖ్యము. తిరుపతి దేవాలయంలోనికి మాటిమాటికీ వెళ్లాలనిపిస్తుంది. అలా వెళ్ళాలని అనిపించేటట్లుగా మన పూజగదిని ఏర్పాటు చేసుకోవాలి. ఒక ప్రతిమగాని, బొమ్మ గాని కళకళలాడుతూ ఉండాలి. అవి ఎంత కళగా ఉంటే మనలో అంత కళ పెరుగుతుంది. మన పూజలో ఉండే శ్రద్ధని బట్టి దైవానికి కళ పెరుగుతూ ఉంటుంది. ఎంత పెద్ద బొమ్మ ఉంటే అంత భక్తి అని కాదు. బొమ్మ ఎంత కళగా ఉంటే అంత మంచిది. మన ఇంట్లో కళ మన పూజావేదిక

దగ్గర్నుంచి వస్తుంది. వేదిక కళ పెరిగితే ఇంటికళ పెరిగి ఆకర్షణీయంగా ఉంటుంది.

పెద్దలు వ్యాసమహర్షి ఒక బొమ్మనో, మూర్తినో, మానవాకారమునో, ప్రతిమనో పెట్టుకోమన్నారు. అక్కడ ఉన్న ప్రతిమ అంతటా నిండివున్న దైవము నకు ప్రతినిధి అని గుర్తుపెట్టుకోవాలి. దైవం అంతటా నిండి ఉన్నాడు. సర్వరూపములు, నామములు అతనివే. జగత్తే జగదీశ్వరరూపము. ఈ మొత్తం అంతా వ్యాపించి ఉన్న దైవాన్ని మనం ప్రార్థన చెయ్యలేము కాబట్టి మనం ఒక రూపాన్ని కానీ ప్రతిమను గానీ ఏర్పాటు చేసుకోవాలి. ఈ రూపమే అంతాకాదు, అని గుర్తుపెట్టుకోవాలి. అన్నీ సజీవములు, సచేతనములు, అచేతనములు

అయిన బొమ్మలు. పురుష సూక్తంలో మనం "శాసనానసనే అభి" అంటాం. ఏదో ఒక రూపం ద్వారా నేను దైవాన్ని చేరి ఆ దైవాన్ని నాలోనికి ఆహ్వానం చేసుకుంటాను అనుకోవాలి (చీకట్లో ఏ స్విచ్ వేసినా ఏదో ఒక విద్యుత్ పరికరం పనిచేస్తుంది).

కొంతమంది ఋషులు ఎవరి ప్రతిమను వాళ్ళు పెట్టుకోమన్నారు. తప్పు లేదు. అహంకార పడకుండా ఉంటే అన్ని ప్రతిమలు దైవాలే. ఈ రూపాలన్నింటిలోకి మానవరూపం చాలా ఉత్త మోత్తమమైనది. సింహము, పులి, సర్పము దైవాలే ఐనప్పటికీ మానవ రూపము సృష్టి కథలలో పరిపూర్ణమైన సందర్భాలలో ఏర్పరచబడినది.

దైవము నామములకు, రూపములకు, గుణము లకు అతీతమైనవాడు. ఏ లక్షణములు లేనివాడు. వెలిగించేవాడు అనగా వెలుగుకి మూలమైనవాడు. అటువంటి దైవాన్ని సృష్టి ప్రారంభంలో దేవత లందరూ కలిసి పురుషాకారంలో తయారుచేసి దాన్ని చోటులో భద్ర పరిచారు. 'అభధ్నన్ పురుషం పశుం తస్మాత్ యజ్ఞాత్ సర్వహుతః' అలా అందులో ఏర్పాటుచేసి దానిలోనుండే అన్నీ పట్టు కొచ్చారు. ఆయనలోంచి గుఱ్ఱాలు (ప్రాణాలు), ఆవులు (స్రవించే గ్రంథులు వాటి లోకాలు) ఎద్దులు (వాక్కు) ఇలా రకరకాల జీవాలన్నీ వచ్చాయని పురుష సూక్తం చెబుతుంది.

ఆకాశంలో చోటులో ఏర్పాటు చేయబడ్డ పురుషాకృతిని (Cosmic Person) మనం విష్ణువు

అంటాం. ఇందులోంచే దేవతలు ఈ ఆకారాలన్నీ తెచ్చారు. ఇలా విష్ణు ఆకారం ఏర్పడడానికి ముందు ఉన్న తేజాన్ని, గోళాన్ని మనం శివలింగం అంటాము. అది తేజోమయ మయినది. ఈ లింగాకారంలోనే జ్యోతి ఉంటుంది. నిజానికిది జ్యోతిర్లింగమే. ఆత్మలింగము తేజస్సుతో కూడి ఉంటుంది. దానిని మనం ఒక చతుర్భుజుడిగా ఏర్పాటు చేసుకున్నాము. విష్ణు సహస్రంలో "చతుర్మూర్తి – చతుర్బాహు – చతుర్భుజ – చతురాత్మా – చతుర్వేద విదేకపాత్" అని విష్ణువుని గురించి వస్తుంది. భాగవతం అంతా విష్ణుమూర్తి ఆకారాన్ని ప్రశంసిస్తూ కొన్ని పద్యాలున్నాయి. (అవి కంఠస్తం చెయ్యవలసినవి)

మన శిరస్సు నుండి పాదాల వరకు విష్ణు రూపమే తేజోమయంగా ఉంది. ఆ రూపం ఆధారంగా బంగారురూపం (కారణ శరీరం), దీని ఆధారంగా సూక్ష్మశరీరం, దాని ఆధారంగా రక్తమాంసాదులతో ఉన్న రూపం (భౌతిక శరీరము) ఉంది. సృష్టిలో ఏవైతే ఉన్నాయో ఈ మానవ శరీరంలో అవన్నీ ఉన్నాయి. మనలో దేవతలు, దిక్కులు, ద్వాదశాదిత్యులు, ఏకాదశ రుద్రులు, అష్టవసువులు, పితృదేవతలు, యక్షులు, రక్షస్సులు, కిన్నెరలు, కింపురుషులు, గంధర్వులు, అసురులు కూడా ఉన్నారు. సృష్టిలో ఉన్న గ్రహాలకి ఏ ప్రజ్ఞ ఉందో అది మన శరీరంలో ఉంది. ఈ సృష్టిలో ఏవైతే ఉన్నాయో అవన్నీ ఈ మానవ

శరీరంలో ఉన్నాయి. అందుకే మానవుడు చాలా గొప్పవాడు. మన స్వభావంచేత మనలో దైవాన్ని మేల్కొల్పితే దైవమే ఉంటాడు.

చంద్రుడికి 16 కళలు (14 తిథులు, పౌర్ణమి, అమావాస్య) అలాగే అమ్మవారికి 16 అక్షరాలతో కూడిన మంత్రం ఉంది. లలితాదేవి మంత్రాన్ని 'షోడశ' అంటారు. ఆమె 16 కళలతో కూడి ఉంటుంది. ఈ సృష్టికి కూడా 16 కళలు. ఈ 16 కళలకి సంబంధించి 16 ఉపచారములతో చక్కగా అమర్చుకున్న ఒక దైవీ ప్రతిమకు, పీఠానికి మనస్సు ఆకర్షింపబడేటట్లు ఏర్పాటుచేసుకోవాలి. అందులోనే మన భక్తిశ్రద్ధ లుంటాయి. మన జీవలక్షణాన్ని బట్టి మన మనస్సున ఏది ధ్యాన

మందు స్థిరపరచుకున్నామో అది ప్రధానంగా ఉండి దైవపరివారం చుట్టూ ఉన్నప్పుడు అన్నింటికీ సేవ సమానంగా జరగాలి. ఒక దేవతని పూజచేసి, మిగతావి వదిలేస్తే పిలిచి అపచారం చేసినట్లవు తుంది. దేవతాప్రతిమల్ని ఎంతపెంచితే అంతపూజ చెయ్యాలి. రజోగుణం పూజవల్ల శ్రమ తప్ప మిగిలేది ఏమీ లేదు. అనుభూతి కావాలంటే క్లుప్తంగా సత్వగుణ ప్రధానంగా, ప్రచారంతో సంబంధం లేకుండా, ప్రజ్ఞ ప్రసారమయ్యేటట్లుగా, కుటుంబపరంగా ఈ పూజ చేసుకుంటే అనుభూతి ఉంటుంది. మనకి అలసత్వం ఉంటే స్ఫూర్తిగా ఉన్నవాళ్ళ సాన్నిధ్యంలో మనము ఉండేటట్లుగా చూసుకోవాలి. అలాచేస్తే మనకి ఉన్నతి (కర్మ

క్షయం, అనుభూతి) ఉంటుంది. మన సంఘంలో సాంఘికపరంగా ఈ పూజ చాలా ముఖ్యం. అందరు ఋషులు ఒక దేవతని ఆరాధనచేసి దాంట్లోనే సమస్త దేవతలను ఆవాహన చేసి పూజ చేసేవారు. ఒక్క అగస్త్య మహర్షి మాత్రమే 17 హోమకుండాలు, 17, 18 దేవతా విగ్రహాలు పెట్టి అన్నింటికీ విశేషంగా పూజలు చేస్తూ ఉన్నట్లుగా మనకి రామాయణంలో కనబడుతుంది. రాముడు అగస్త్య ఆశ్రమం చూసి ఆశ్చర్యపోతాడు.

మనము కూడా ఒకే దేవతలో సమస్త దేవతల్నీ ఆవాహన చేసి పూజ చెయ్యవచ్చు. చాలా చక్కగా మంచి పువ్వులతో, చక్కని దీపాలతో, దివ్య మంగళము, శుభకరము, అందము, సుకుమారము,

సుందరమైన ఒక ప్రతిమ ఆరాధన చేసుకోవడం అనే విధానం పెద్దలు మనకిచ్చారు. ఇది భారత దేశంలోనే ఉంది ఎక్కడా లేదు. మనం చేసే పూజకి అమరిక, అలంకరణ చాలా ముఖ్యం. పూజ చేసుకునే ప్రతిమ (దివ్యత్వమునకు, దైవము నకు అది ప్రతిరూపమని అర్థం) అది శివలింగం కావచ్చు, విష్ణువు, శ్రీకృష్ణుడు, అమ్మవారు ఏదైనా కావచ్చు. మానవాకారముతో కూడిన వాటికి పూజ చెయ్యడంలో ఒక విశిష్టత ఉంది. లింగమైనా, బొమ్మైనా అందమైన మూర్తిని ఏర్పాటు చేసు కోవాలి. ఆ మూర్తికి అలంకరణ బాగా చేసి దాని చుట్టూ దీపాలు బాగా పెట్టాలి. ఎన్ని దీపాలు పెడితే మన కంటికి అంత ఆకర్షణ ఉంటుంది.

సద్గురువులు వాళ్లు చేసిన జన్మజన్మల సాధన యొక్క సారం అంతా ఒకచోట చేర్చి దానిని సులభతరం చేసి మనకి సులభమైన పద్ధతిలో అందిస్తారు. మనకి బయట, లోపల మంగళ కరంగాను శుభప్రదంగాను ఉండి జీవనం పరి పూర్ణమైన శోభతో వెలగాలంటే షోడశోపచారపూజ ఒక పరిష్కారమార్గం. ఈ పూజ మొదలు పెట్టి నప్పుడు కర్మ ఎక్కువ, భక్తి తక్కువగా ఉంటుంది. కొన్నాళ్ళు చెయ్యగా భక్తి పెరుగుతూ కర్మ తగ్గుతూ ఉండి అటుపైన భక్తి అలవాటై అది పెరుగుతూ ఉంటుంది.

వారాలన్నింటిలో ఆదివారం సూర్యునికి చాలా ప్రీతికరమైన రోజు. ఆ రోజు ఎక్కువ నిద్రపోదాం

అనుకోకుండా ఎక్కువగా  పూజ చేసుకోవాలి. సూర్యుడు ఎరుకకి, మెలకువకి, ప్రాణానికి, తేజస్సుకి అధిదేవత. ఈ పూజా విధానానికి మార్గ దర్శకుడు ధృవుడు. ధృవుడు అంటే స్థిరమైనవాడు అని అర్థం. ధృవుడు మొదట రోషంతో తపస్సు చేసినప్పుడు అందులోంచి పుట్టిన తరంగాలు నారదమహర్షిని ఆకర్షించాయి. విష్ణుమూర్తి దర్శనం ఎలా చెయ్యాలని ధృవుడు నారదుడిని అడిగితే నారదుడు దీక్ష నిస్తాడు. దానివల్ల దైవాకర్షణ పెరిగి మిగతా ఆకర్షణలన్నీ క్రమశః తగ్గిపోతాయి. ఈ ఆరాధన పెరగటంవలన అన్నం తినడం, చివరికి మంచి నీళ్ళు త్రాగడంకూడా మర్చిపోతాడు. అటువంటి పద్ధతిని, దీక్షని నారదుడు ఇస్తాడు.

అలా చేస్తూ ఉంటే విష్ణుమూర్తి దర్శనం బయట జరుగుతుంది. విష్ణువుని చూస్తూ సూక్ష్మ శరీరంతో బయటకి వస్తే ఆ వచ్చినవాడు కూడా విష్ణుమూర్తి లాగానే ఉంటాడు. (ఇవి భాగవత రహస్యాలు, విష్ణువు ప్రతిరూపమే ప్రతిజీవుడు.) ధృవుడు భాగవతోత్తముడు. పట్టుదలకి ఇతడే మార్గము. మొదట రోషంతో తపస్సు మొదలుపెట్టి పట్టుదలతో, సద్గురువుల అనుగ్రహంతో దైవాన్ని తెచ్చుకున్నవాడు. పెద్ద అయిన తర్వాత బ్రహ్మత్వం పొందడానికి మరలా తపస్సు చేస్తాడు. షోడశోప చారపూజ చేసుకునేటప్పుడు ముందురోజే అన్ని ఏర్పాట్లు చేసుకొని ప్రొద్దున్నే అన్ని అలంకారాలు చేసి, క్రింద తుడిచి ముగ్గు పెట్టుకోవాలి.

భారతీయ సంప్రదాయంలో ప్రధానంగా ఐదురకాల దైవీ శక్తులను ఆరాధించడంగా ఉంది. ఈ ఐదు కలిపి ఒక్కటిగా అందరికీ అన్నిరకాలుగా పనికి వచ్చేటట్లుగా మన మాస్టరుగారు ఈ పూజా విధాన్ని పంచాయతనంగా ఇచ్చారు. దీనిలో సూర్యోపాసనగా ఆదిత్య హృదయం, శివకేశవాత్మ కంగా, అమ్మవారి తత్త్వంగా కృష్ణుని స్తోత్రం, విష్ణోపాసనగా నారాయణ కవచం, శివుని ఉపాసనగా మృత్యుంజయ మంత్రము, రుద్ర మంత్రము ఇచ్చారు. శివుడు గురువు. విష్ణువు ప్రభువు. రాముడు విష్ణువు అంశయే. అందుకనే రామచంద్రప్రభూ అంటాం. కృష్ణుడు ప్రభువుగాను, గురువుగాను ప్రవర్తించాడు. లక్ష్మీ అష్టోత్తరం,

దుర్గా సూక్తంలో ప్రధానమైన ఋక్కులు మాత్రమే– సరస్వతీ స్తోత్రం (ముగ్గురు శక్తుల ఆరాధన). గణపతిస్తోత్రం చెప్పారు. మన సంప్రదాయంలో పంచాయతనం అంటే గణపతి, విష్ణువు. (వీళ్ళని గాధాపత్యులని అంటారు) మనలో వైష్ణవులు, శైవులు, శాక్తేయులు, సూర్యోపాసకులు ఉన్నారు. అందరికీ కలిపి మాస్టరుగారు ఈ పూజా విధానాన్ని ఏర్పాటు చేసారు.

వీటిలో ప్రధానమైనది ఒకసారి ప్రకృతి ఆరాధన, ఒకసారి పురుషుని ఆరాధన ఒకదాని తర్వాత ఒకటిగా ఇచ్చారు. పురుష సూక్తం, శ్రీసూక్తం, శ్రీకృష్ణ అష్టోత్తరం – లక్ష్మి అష్టోత్తరం, రుద్రుడు – దుర్గ ఇలా సరిసమానంగా ప్రకృతి

పురుషుల్ని ఇద్దర్నీ ఆరాధన చేసుకునేట్లుగా ఇచ్చి చివరికి మంగళా శాసనంగా "శ్రీనివాస మంగళం" అన్నారు. శ్రీ అంటే ప్రకృతి, అమ్మవారు. దాంట్లో నివసించేవాడు పురుషుడు – శ్రీ నివాస్. అంటే ప్రకృతి పురుషులు, (రాధామాధవులు, గౌరీ శంకరులు) అలా శ్రీనివాస మంగళం అన్నారు.

ఈ పూజా విధానం పంచేంద్రియాలు ఏకోన్ముఖం అవ్వడానికి ఏర్పాటు చేసినటు వంటిది. ఇందులో ఇంద్రియాలన్నింటికీ పని ఉంటుంది. దీనివల్ల మనస్సు దైవం దగ్గరికి ఆకర్షింపబడుతుంది. నాలుక స్తోత్రం చేస్తున్నప్పుడు ఆ ఇంద్రియము ఆ స్తోత్రమునందు నిమగ్నమై ఉండాలి. చూపు, స్పర్శ నిమగ్నమై ఉండాలి.

మనం చదువుతున్న స్తోత్రాలు మనం వింటూ ఉంటే చెవి, అగరబత్తి, గంధం, ధూపం ఇవన్నీ వాసన అనే ఇంద్రియము అక్కడ నిమగ్నమై ఉంటాయి. నాలుక చదువుతూవుంటే చెవి విని, చెయ్యి ఆ స్తోత్రానికి తగ్గట్టుగా ఉపచారం చెయ్యాలి.

ఈ ఉపచారాలు చేసేటప్పుడు మనం ఇంద్రియాలమధ్య ఒక సమన్వయం తీసుకురావాలి. ముందుగా ఆసనం (సింహాసనము అంటే హృదయం) సమర్పయామి, ఆవాహయామి (కూర్చోపెట్టి కాళ్లు చేతులు కడగటం) పీఠం (కాలికింద పీట పెట్టడం) సమర్పయామి, పాదయోః పాద్యం (పాదాలు కడగడానికి నీళ్ళు)

సమర్పయామి, హస్తయో అర్ఘ్యం సమర్పయామి, (చేతులు కడగడానికి నీళ్ళు ఇవ్వడం) ముఖే ఆచమనీయం (ముఖం కడుగుకోడానికి నీళ్ళు) సమర్పయామి. స్నపయామి (స్నానం). స్నానం చేయిస్తున్నప్పుడు పురుష సూక్తం చదవవచ్చు. అమ్మవారికి శ్రీసూక్తం చదువుతూ స్నానం చేయించవచ్చు. తిరుపతిలో వేంకటేశ్వరస్వామికి పురుష సూక్తం, నారాయణ కవచం, విష్ణుసూక్తం, శ్రీసూక్తం చదువుతూ అభిషేకం చేస్తారు. అలాగే మనం పెట్టుకునే ప్రతిమకి అభిషేకం చెయ్యాలి. పై నుండి విగ్రహానికి స్నానం చేయించాలంటే చాలా నిష్ఠ ఉండాలి. శ్రీవైష్ణవులు ఆ మూర్తియొక్క పాదాలు స్నానం చేయిస్తారు. మన దగ్గర పెట్టుకునే నీటిలో కొంత తులసాకు ఉండాలి. తులసి ఆ

నీటిని పవిత్రీకరిస్తుంది. గంధం నీళ్ళు, పసుపు నీళ్ళు, కొబ్బరి నీళ్లు, పాలు, పెరుగు, పంచదార లతో స్నానం చేయించవచ్చు. కొద్దిగా కర్పూరం, ఏలకులు ఉండాలి. ఇవన్నీ ఒకరకమైన సుగంధ ద్రవ్యాలు.

ఇలా స్నానం చేయించిన తర్వాత ఆ విగ్రహం తుడుస్తున్నంతసేపు స్తోత్రం చదవాలి. వస్త్రం ఇవ్వాలన్నా, యజ్ఞోపవీతం వెయ్యాలన్నా మనం ఎన్ని విగ్రహాలు పెట్టుకుంటే అన్నింటికీ ఇవ్వాలి. వస్త్రం సమర్పయామి అన్నప్పుడు అవి ఆ దేవత చేతులకి అందించినట్లుగా, లేకపోతే పాదాలు దగ్గర పెట్టినట్లుగా భావన చెయ్యాలి. గంధం ధారయామి అన్నప్పుడు చేతులకి గంధం రాస్తున్నట్లు లేదా

అందించినట్లుగా భావన చెయ్యాలి. ఆభరణం సమర్పయామి అన్నప్పుడు ఉంగరమో, గొలుసో, ఏదో ఒకటి ఇవ్వాలి. తర్వాత మనం దానిని తీసుకోవచ్చు. అవి లేకపోతే (పూజార్థం అక్షతాం సమర్పయామి) అక్షింతలు వెయ్యాలి. అలాగే బొట్టుకూడా పెట్టాలి. ఇలా భావన చేస్తూ పువ్వులు అలంకరణ చేసుకోవాలి. నోటితో పలకడం, చేతులతో చెయ్యడం ఒకటై ఉండాలి. ఇవన్నీ స్ఫూర్తి ఉండి త్రికరణశుద్ధిగా చెయ్యాలి. ఇది చాలా ముఖ్యం.

ఇలా పూజ చేసిన తర్వాత ఆయన్ని ప్రశంసించడం స్తోత్రం. సోత్రం చదువుతున్నప్పుడు బయట మనం కళకళలాడే ఏ ప్రతిమనైతే పెట్టామో ఆ

కాంతివంతమైన రూపాన్ని హృదయంలో ధ్యానించి కళ్ళు మూసుకోవాలి. మనం పెట్టే దీపాన్ని బట్టి కళ ఉంటుంది. దీపం కాంతి వలన విగ్రహ కాంతి ప్రతిబింబించి మన కళ్ళకి కాంతి వస్తుంది. ఆ రూపాన్ని మన హృదయంలో ధ్యానించుకోవాలి. పూజలో స్తోత్రభాగం సగానికిపైగా ఉంటుంది. అలా చేస్తున్నప్పుడు బయట దైవం దగ్గర ఎలా కూర్చున్నామో లోపల హృదయంలో దైవం పాదాల దగ్గర కూర్చున్నట్లుగా భావన చెయ్యాలి. ఇది ముఖ్యమైన విషయం.

ఇలా చేస్తున్నప్పుడు దైవం రూపం, మన రూపం రెండూ (మనం చదువుతూ పూజ చేస్తున్నట్లు దర్శనం చేస్తూ ఉంటే) బయట భౌతికంగా ఉండే

రూపం కన్నా మన హృదయంలో ఉండే రూపం తేలికగా ఉంటుంది. ఈ రహస్యం, జ్వాల్‌కూల్ మహర్షి ఇచ్చారు. ఆయన ఇంకో సందర్భంలో ఇచ్చారు. మనం దాన్ని ఇలా వాడుకోవాలి. ఇదే రహస్యాన్ని మాస్టారు మరొకవిధంగా Spritual Astrologyలో ఇచ్చారు. ఇలా చేస్తే పదార్థంతో ఉన్న ప్రపంచ సంబంధం కాకుండా పదార్థంతో సంబంధంలేని ఇంకో ప్రపంచాన్ని చూడగలిగే అలవాటవుతుంది. అదే సూక్ష్మలోకం.

మనం ధ్యానం చేసేటప్పుడు దైవం నాలు గింతల వాడిగా, మనం వేలెడంతగా ఉన్న ట్లుండాలి. మన హృదయ గుహ బంగారురంగులో ఉంటుంది. ఆ గుహలో బంగారురంగు దేవతా

రూపాన్ని ధ్యానం చేయటంవల్ల మనం కూడా బంగారు రంగుగా మెరుస్తూ ఉంటాము. ఇలా చేస్తే ఇంద్రియాలు లోపలికి ఆకర్షింపబడి, మనస్సు ఏకాగ్రమై, సమగ్రమై, అంతర్ముఖ మవుతుంది. లలితా సహస్రంలో ముంగురులతో దేవతావర్ణన మొదలుపెట్టి పాదాల వరకు ఉంటుంది. ఇది చదువుతున్నప్పుడు అవన్నీ దర్శనం చేస్తూ కిరీటం దగ్గర్నుండి పాదాలవరకు ఉండే మొత్తం రూపాన్ని దర్శనం చెయ్యడం జరిగితే పూజ లేకుండా మనం ఎప్పుడైనా స్తోత్రం చదువుతున్నప్పుడు అదే రూపాన్ని ధ్యానం చేసుకోవచ్చు. ఇలాచేస్తే ఆ స్తోత్రాలన్నీ ధ్యానమే అవుతుంది. ఈ నామాలలో ఆభరణాల కాంతులు కూడా చెప్పారు. బయట ఆకర్షణలకు లోనైన మనస్సు లోపలకు ఎలా

వెళ్లలేకపోయిందో, ఆ మనస్సే, ఆకర్షణ ఒక బలంగా ఏర్పడి లోపలకి ఆకర్షింపబడుతుంది.

ఇలా అలవాటైన మనస్సు లోపలకి చూడ్డం మొదలు పెడుతుంది. అప్పుడు మనం పెట్టుకునే దైవం మనం ఎక్కడికి వెళితే అక్కడ మనతోటే ఉంటుంది. బయట పూజ చేస్తే బయట ప్రపంచం శుభప్రదంగా ఉంటుంది. మనకి కష్టాలు, నష్టాలు, ఆటంకాలు ఉపశమించి పరిష్కారాలు వస్తాయి. దైవం లోపల బయట ఉంటాడు. దైవానికి ప్రతీక మానవులు కాబట్టి మనం కూడా లోపల బయట ఉంటాం.

కొంతమంది ఏ దేవతకి ఉపచారం చేస్తారో ఆ స్తోత్రం చదివి ఆ ఉపచారం చేస్తారు. ఇది

కొంచెం విస్తరించడం. కొంతమంది పురుష సూక్తంలో ఒక ఋక్కు చదివి ఆ దేవతాశ్లోకం చదివి ఉపచారం చేస్తారు. అప్పుడు పురుషసూక్త విధానేన అంటారు. అలాగే శ్రీ సూక్తాన్ని తీసుకుని 16 ఋక్కులు చదువుతూ, అమ్మవారి శ్లోకం చదువుతూ ఉపచారం చేస్తూ దుర్గాపూజలు చేస్తారు. ఇది సమగ్రమైనపూజ. శ్రీకృష్ణుడు పురుషసూక్తం, శ్రీసూక్తం చదవమని చెప్పలేదు. షోడశోపచారపూజ అని చెప్పాడు. మనకి పూజ లోనే త్రికరణశుద్ధి లేకపోతే మామూలు ప్రపంచంలో ఉండదు. ఈ త్రికరణశుద్ధి దెబ్బ తినటం వలనే మనకి బాధ లెక్కువ. త్రికరణ శుద్ధితో మనల్ని మనం పునః నిర్మాణం చేసుకొని సూక్ష్మలోకంలో ప్రవేశము జరిగి, లోపల హృదయ

పీఠంలో దైవం దగ్గర కూర్చున్నట్లుగా భావన చెయ్యాలి. ఇలా చేయటంవల్ల మన కర్మవశాత్తు ఏదో ఒక రోజున అది నిజం అనిపిస్తుంది. అప్పుడు మంద్రజాలంలో జ్వాలాకూలుడు వేరొక పనులు చేస్తున్నట్లుగా, మెలకువ రాగానే గిరిశర్మగా ఉన్నట్లుగా తయారవుతాం.

ప్రతీవాళ్ళకి వాళ్ళకి సంబంధించిన సూక్ష్మ లోకం ఒకటి ఉంటుంది. అదే కలలోకూడా బయట తిరగడం. సూక్ష్మరూపం అంగుష్ట మాత్రంగా ఉంటుంది. ఈ రక్తమాంసాదుల శరీరం మనం అనుకుంటున్నాము. మనం డూప్లీకేట్. నిజానికి ట్రిప్లికేట్! ఎందుకంటే సృష్టికాధారంగా చతుర్భుజుడిగా ఉన్నాడు.

దీన్నుండి జీవుడు, దాన్నుండి రక్తమాంసాదుల శరీరం. పై విధంగా ధ్యానం చేస్తే మనకి తెలియకుండానే దేహంమీద "ఉర్వారుక మివ *బంధనాన్మృత్యోర్ముక్షీయ మామృతాత్.*"

షోడశోపచార పూజలో శరీరం ముడి వదిలేసే భక్తుల కథలు ఎన్నో ఉన్నాయి. అందులో ఈ మధ్య కాలంలో త్యాగరాజస్వామిని చెప్పుకోవచ్చు. ఆయన దేహం వదిలే రోజుకూడా షోడశోపచారపూజ చేసి వెళ్ళిపోయారు. ముక్తజీవులు దేహంతో ముడివదిలి దేహంలోనే ఉంటారు. మన ఇంట్లో మనం బంధింపబడి ఉండము. మనకి ముడులు ఉంటే ఇల్లు కారాగారమై ఉంటుంది. దేహంతో ముడి పడితే అది కారాగారమే. మనకి

మూడు చోట్ల ముళ్ళు ఉంటాయి. ఈ ముళ్లు బ్రహ్మగ్రంథి ( దేహాభిమానం ), విష్ణుగ్రంథి (కోరికలు), రుద్రగ్రంథి (భావాలు)గా ఉంటాయి. ఇవి ఛేదించమనే లలితా సహస్రంలో అమ్మవారిని అడుగుతూ ఉంటాము. ఇవి తీసేయమనే *"త్రయంబకం యజామహే"* అంటూ ఉంటాము. ఈ మూడులోకాలు ఏర్పరచిన వాడు త్రిపురుడు. ఇలా చేస్తూ ఉంటే దేహం ముడి విడిపోయి దేహ సంబంధ విషయాలపై ఆసక్తి ఉండదు. అప్పుడు మనకి సౌకర్యం ఎక్కువగా ఉంటుంది.

మహాత్ములు బంగారు శరీరం ముడి విప్పుకుని దానిపైన వజ్రశరీరం (కారణ శరీరం– లింగశరీర మంటారు)లో ఉంటారు. ప్రతీ మహాత్ముడికి మూడు ఇళ్ళు ఉంటాయి. వజ్ర శరీరం, బంగారు శరీరం,

రక్తమాంసాదుల శరీరం. ఈ మూడు శరీరాలతో వాళ్లు పనులు చేస్తూ ఉంటారు. మనం ఒక్కశరీరం లోనే ఉండేవాళ్ళం. ఈ పూజ కారణంగా రెండో శరీరంలోకి వెళతాము. మనం పూజ చేసే దేవతా రూపాన్ని దర్శించుకుంటూ వెళ్ళేమార్గంలో మనకి తెలియకుండానే మనం ఆ ప్రజ్ఞలోకి వెళతాము.

అప్పుడు మన రూపం, దైవం రూపం రెండూ వెలుగుతో ఉంటాయి. రెండూ పెరుగుతున్నట్లుగా భావన చేస్తే మనం కూడ మన శిరస్సు దగ్గరకి భగవంతుడి ఫాలభాగంలో ఆయన పెట్టుకునే కస్తూరి తిలకం దగ్గరికి వస్తాము. అలా దర్శనం చేస్తూ ఒక్కసారి అక్కడ్నుంచి బయటకి వస్తాము. ఇలా దర్శనం చేస్తున్నప్పుడు మనం కూడా

దైవంతో సమాంతరంగా ఉంటాము. ఈ దర్శనం మనలో ఎంత జరిగితే అంతగా మన ప్రజ్ఞ పెరుగుదల, పరిణామం జరుగుతూ ఒక్కొక్క దేహాన్ని విసర్జించుకుంటూ వజ్రదేహంతో బయటకి రావడం జరగాలని పరమగురువుల యొక్క కోరిక.

ఈ మరణ రహస్యాన్ని మామూలుగా అందరికీ అందుబాటులోకి తెచ్చిన యుగం కుంభయుగం. అలా మనకి బంగారుశరీరం ఏర్పాటై మనం ఎగర గలం. కుంభయుగం–కుంభరాశి వాయు తత్వపు రాశి అవ్వటం వల్ల పదార్థం నుంచి బయట పడడానికి యోగం ఎలా ప్రధానమైన మార్గమో ఈ భక్తి మార్గంలో షోడశోపచారపూజ అటువంటి మార్గము.

## OTHER BOOKS THROUGH
# MASTER K. PARVATHI KUMAR

*The following books are available in: English (E), German (G), Spanish (S), French (F), Hebrew (H), Telugu (T), Hindi (HI) and Kannada (K) languages.*

**BOOKS :**

| | | |
|---|---|---|
| 1. | Agni (E/G/S) | 60-00 |
| 2. | Amanaskudu (T/K) | 18-00 |
| 3. | Antardarsana Dhyanamulu (T) | 100-00 |
| 4. | Anveshakudu (T) | 60-00 |
| 5. | Asangudu (T) | 15-00 |
| 6. | Ashram Leaves (E/G/S) | 100-00 |
| 7. | Ayurvedic Principles (E) | |
| 8. | Bharateeya Sampradayamu (T/Hi) | 10-00 |
| 9. | Cow ('Govu' Mahatyam Vivarana) (E/T/K) | 20-00 |
| 10. | Devapi Maharshi Bodhalu (T/Hi) | 60-00 |
| 11. | Dhanakamuni Katha (T) | 25-00 |
| 12. | Doctorine of Eternal Presence (E) | 10-00 |
| 13. | Gayatri Mantra - Avagahana (T) | 10-00 |
| 14. | Geetopanishad - Gnana Yogamu (T) | 25-00 |
| 15. | Geetopanishad - Karma Yogamu (T) | 20-00 |
| 16. | Geetopanishad - Sankhya Yogamu (T) | 25-00 |
| 17. | Geetopanishad - Karmasanyasa Yogamu (T) | 20-00 |
| 18. | Geetopanishad - Dhyana Yogamu (T) | 40-00 |

| | | |
|---|---|---|
| 19. | Good Friday (E/G/S/F/H) | 10-00 |
| 20. | Gurupaduka Sthavam (E) | |
| 21. | Health & Harmony (E) | 120-00 |
| 22. | Hercules-The Man and the Symbol (E/G/S/F) | 100-00 |
| 23. | Himalaya Guru Parampara (T/Hi) | 12-00 |
| 24. | Jupiter-The Path of Expansion (E/G/S) | 40-00 |
| 25. | Jyotirlinga Yatra (T) | 20-00 |
| 26. | Katha Deepika (T) | 40-00 |
| 27. | Listening to Invisible Master (E/G/S/F/H) | 20-00 |
| 28. | Lord Maitreya-The World Teacher (E/G/S/F/H) | |
| 29. | Maitreya Maharshi Bodhalu (T/Hi) | 60-00 |
| 30. | Mana Mastaru Garu (T) | 60-00 |
| 31. | Mantrams-Their Significance and Practice (E/G/S) | 35-00 |
| 32. | Maria Magdalena (E/S/G/F) | |
| 33. | Marriage-A Sacrament (E) | |
| 34. | Maruvu Maharshi Bodhalu (T/Hi) | 60-00 |
| 35. | Master C.V.V. (Birthday Message) (T) | 30-00 |
| 36. | Master C.V.V. Noothana Yogamu (T) | 20-00 |
| 37. | Master C.V.V. Yogamu (T) | 20-00 |
| 38. | Master C.V.V. Yogamu-Karma Rahityamu (T) | 10-00 |
| 39. | Master C.V.V. - May Call !(E/G/S) | 100-00 |
| 40. | Master C.V.V. - May Call ! II (E) | 100-00 |
| 41. | Master C.V.V. The Initiator - Master E.K. The Inspiror (E) | 15-00 |
| 42. | Master C.V.V. - Saturn Regulations | 125-00 |

| | | |
|---|---|---|
| 43. | Master E.K. - The New Age Teacher (E/G/S) | 70-00 |
| 44. | Mithila-A New Age Syllabus (E/G/S) | 100-00 |
| 45. | Occult Meditations (E/G/S) | 100-00 |
| 46. | Omkaram (T) | 30-00 |
| 47. | On Change (E/G/S) | 50-00 |
| 48. | On Healing (E/G/S) | 100-00 |
| 49. | On Love (E/G/S) | 50-00 |
| 50. | On Service (E/G/S) | 50-00 |
| 51. | On Silence (E/G/S) | 50-00 |
| 52. | Pranayamam (T) | 10-00 |
| 53. | Prayers (E/G/S) | 100-00 |
| 54. | Rudra (E/G/S) | 30-00 |
| 55. | Sankhya - The Sacred Doctrine (E/G/S) | 75-00 |
| 56. | Saraswathi - The Word (E/G/S) | 60-00 |
| 57. | Saturn-The Path of Systematised Growth (E/G/S) | 40-00 |
| 58. | Shodasopachara Pooja - Avagahana (T) | 10-00 |
| 59. | Sound-The Key and its Application (E/G/S) | 40-00 |
| 60. | Spiritualism - Business and Management (E/G/S) | 25-00 |
| 61. | Sri Dattatreya (E/G/S/T/Hi) | 33-00 |
| 62. | Sri Gurupaduka Sthavam (T) | 30-00 |
| 63. | Sri Krishna Namamrutham (T) | 25-00 |
| 64. | Sri Lalitha-1 (T) | 40-00 |
| 65. | Sri Lalitha-2 (T) | 40-00 |
| 66. | Sri Lalitha-3 (T) | 40-00 |
| 67. | Sri Lalitha-4 (T) | 40-00 |
| 68. | Sri Lalitha-5 (T) | 40-00 |